# వైభవం.. ముక్కోటి ఏకాదశి

- ఉత్తరద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు
- తెల్లవారుజాము నుంచి పూజలు
- భక్తులకు ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీలు



మొయినాబాద్‌లోని కనకమామిడిలో ఉత్తర ద్వారం నుంచి స్వామి వారిని దర్శించుకోవడానికి క్యూ కట్టిన భక్తులు



ఇబ్రహీంపట్నంరూరల్ :ఉప్పరిగూడలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ..



పెద్దఅంబర్‌పేట : కుత్బుల్లాపూర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 23 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఆలయాల్లో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. భక్తుల తాకిడితో నియోజకవర్గంలోని పలు ప్రముఖ ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఇబ్రహీంపట్నం లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, ఈశ్వరాంజనేయస్వామి ఆలయం, త్రిశక్తి ఆలయంతో పాటు వివిధ గ్రామాల్లోని పలు ప్రముఖ ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఉప్పరిగూడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సర్పంచ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

**షాద్‌నగర్‌టౌన్ :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. తెల్లవారుజాము నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. వేంకటేశ్వరస్వామిని ఉత్తరద్వారం ద్వారా దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయం ప్రాంగణంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. దేవాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ధనుర్మాసంలో వచ్చే ఈ ఏకాదశి సంవత్సరంలోని ఇరువైనాలుగు ఏకాదశులలో శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైనదని అర్చకులు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, కౌన్సిలర్లు కానుగు అంతయ్య, ప్రతాప్‌రెడ్డి, కౌసల్య శంకర్, పలువురు నాయకులు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

**పెద్దఅంబర్‌పేట :** మున్సిపాలిటీలోని ఆలయాల్లో శనివారం వైకుంఠద్వార దర్శనం పూజలు ఘనంగా సాగాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కోసం ఏర్పాట్లు చేశారు. భక్తులు తరలివచ్చిన స్వామి వారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంపత్‌కుమార్‌గౌడ్, సర్పంచ్ ముద్దం స్వరూప, ఎంపీటీసీ భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్ :** కడ్తాల్, మక్తమాదారం, అన్మాస్‌పల్లి గ్రామాల్లోని లక్ష్మీచెన్నకేశవస్వామి, వేణుగోపాలస్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయాలలో ప్రధాన అర్చకులు మెళ్లూరి వెంకటేశ్వరశర్మ, వింజామూరు రామానుజాచార్యులు, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు నరేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవి, నవీన్, విజయ్, ప్రభాకర్‌రెడ్డి, నర్సింమ, చెన్నయ్య, లక్ష్మారెడ్డి, మహేశ్, బ్రహ్మాచారి, రవిచారి, సాయిప్రభు పాల్గొన్నారు.

**షాబాద్ :** షాబాద్ మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. శనివారం ఉదయం మండలంలోని ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. షాబాద్‌లోని రామాలయంలో నిర్వహించిన పూజల్లో స్థానిక సర్పంచ్ తమ్మలి సుబ్రహ్మణ్యేశ్వరి పాల్గొన్నారు. ప్రతి ఏడాది ముక్కోటి ఏకాదశి పూజలు ఘనంగా జరుపుకుంటున్నట్లు వేదపండితులు శ్రీనివాసచార్యులు తెలిపారు.



షాబాద్ రామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

**ఆమనగల్లు :** సకల శుభాలను కలిగించే వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని పలు దేవాలయాలు రంగురంగల విద్యుత్ దీపాలు, అలంకరణతో కళకళలాడాయి. ఆమనగల్లు పట్టణంలోని వెంకటగిరి పద్మావతీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు గూడ కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆమనగల్లు పశు వైద్యాధికారి రుద్రాక్షల విజయ్‌కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త మహేశ్, చుక్క నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.



ఆమనగల్లు వెంకటగిరి పద్మావతీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

**చేవెళ్లటౌన్ :**చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. దాదాపుగా 6 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులం దరికీ ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. భక్తులు స్వామి వారి కీర్తనలు, భజనలతో పాటు స్వామి వారి గరుఢ సేవ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కిష్టయ్య, సర్పంచ్ శైలజ, మాజీ ఎంపీ కొండ వెంకటరంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

**యాచారం :** మండల కేంద్రంలోని తిరుమలేశుని గుట్టపై వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయంలో కొలువుదీరిన కలియుగదైవం వేంకటేశ్వర స్వామి మూల విరాట్ విగ్రహానికి పురోహితుడు రాజేశ్ అభిషేకం, అలంకరణ, అర్చన కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించారు. భక్తులు మెట్ల మార్గం ద్వారా అధిక సంఖ్యలో కొండపైకి వచ్చి ఉత్తర ద్వారం ద్వార శ్రీవారిని దర్శించుకున్నారు. వేంకటేశ్వరస్వామితో పాటుగా పద్మావతి అలివేలు మంగ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మారోజు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకుడు దండెం రాంరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు.

**మొయినాబాద్ :** కనకమామిడి గ్రామంలో గల వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణంలో భక్తి కీర్తనలు ఏర్పాటు చేశారు. అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల రాష్ట్ర ప్రధాన అధికారి పార్థసారథి దంపతులు, చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేర్‌రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం స్వామి వారిని దర్శించుకున్నారు. మాజీ ఎంపీ కొండ ఆలయానికి రూ. 5 లక్షలు విరాళం అందించారు.

**నందిగామ :** మండల కేంద్రంలోని శివరామ ఆంజనేయ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, ఎంపీటీసీ చంద్రపాల్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**చిలుకూరు బాలాజీకి పోటెత్తిన భక్తులు**

మొయినాబాద్ : మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఉన్న వేంకటేశ్వర ఆలయానికి (చిలుకూరు బాలాజీ) భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. గోవింద నామస్మరణలతో ఆలయం మార్మోగింది. ఉత్తర ద్వారం లేకపోయిన వైకుంఠ ఏకాదశి రోజున వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వీరెడ్డి



ఎమ్మెల్యే యశస్వీరెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న కాలేజీ వైస్ చైర్మన్ హృదయ్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 23: విద్యార్థులు అనుకుంటే ఏదైనా సాధించవచ్చని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కాలేజీలో శనివారం అలుమ్నిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజీ పూర్వ విద్యార్థి, ఎమ్మెల్యే యశస్వీరెడ్డి హాజరై మాట్లాడారు. ఉన్నత ఉద్యోగాలే లక్ష్యంగా విద్యార్థులు పక్కాగా ముందుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ చైర్మన్ అనంతుల హృదయ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కే సాగర్, సురేశ్ ఆకెళ్ల, హెచ్‌వోడీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విద్యార్థులతో ఆయిస్టర్-సీజీఆర్ సంస్థ నిర్వాహకులు

కడ్తాల్, డిసెంబర్ 23 : విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ సింగడే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ఆయిస్టర్-కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 'కేరీర్ గైడెన్స్ ప్రోగాం'ను నిర్వహించారు. కేరీర్ గైడెన్స్‌లో భాగంగా విద్యార్థులు గ్రూపులను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగువేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు కేరీర్ గైడెన్స్‌పై డిజిటల్ తరగతుల ద్వారా అవగాహన కల్పించి పుస్తకాలను అందజేశారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**LAND FOR SALE**

★7.06 Acres Agricultural Land for Sale with 100 Ft. Damber Road @ Jakkepally Village, Yalaal Mandal, 5 Km. from Tandur City, Vikarabad. Ph: 8464939940.
NT-319213

**WATER PROOFING**

★సైడ్‌వాల్స్, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంక్స్, సంప్స్, స్విమ్మింగ్ పూల్స్, ఎటువంటి బిల్డింగ్ లీకేజీ అయినా నాణ్యమైన కెమికల్స్‌తో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. 10 సం॥లు గ్యారంటీ ఇవ్వబడును. పెయింటింగ్ వర్క్, ప్లంబింగ్ వర్క్ చేయబడును. Ph: 9494209227.
NT-314382_NLG+RR

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962